నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

మంగళవారం 17 అక్టోబర్ 2023 | SANGAREDDY | పేజీలు : 12
TUESDAY, OCTOBER 17, 2023 | | PAGES



సిద్దిపేటలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్థిక,వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు



# నేడు సిద్దిపేటకు జనహృదయ నేత

**బీఆర్‌ఎస్ అధినేత,** ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం సిద్దిపేటకు రానున్నారు. సిద్దిపేట శివారులోని సిరిసిల్లకు వెళ్లే రహదారిలో నిర్వహించే ప్రజా ప్రగతి ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. సాయంత్రం జరిగే సభకు నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో జనం హాజరయ్యేలా ఏర్పాట్లు చేశారు. వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమవగా, బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. సోమవారం ఆర్థిక,వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఏర్పాట్లను పరిశీలించారు. సభకు వచ్చే జనానికి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. సీఎం కేసీఆర్ రాక కోసం హెలిప్యాడ్‌ను సిద్ధం చేశారు. ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రసంగం కోసం అన్ని వర్గాల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

- సిద్దిపేట, అక్టోబర్16



సిద్దిపేటలో సీఎం కేసీఆర్ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

- సిద్దిపేటలో సీఎం కేసీఆర్ ప్రజా ప్రగతి ఆశీర్వాద సభ
- ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్న బీఆర్‌ఎస్ అధినేత
- ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు
- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన పోలీస్ ఉన్నతాధికారులు
- గులాబీమయమైన సిద్దిపేట పట్టణం

మధ్యపేజీల్లో..



హుస్నాబాద్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో డప్పుకొడుతున్న జహీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు

## ఆశీర్వదించండి

- జహీరాబాద్‌లో ప్రచారం షురూ..
- సిద్ధి వినాయక ఆలయంలో ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రత్యేక పూజలు
- హుస్నాబాద్‌నగర్ నుంచి ప్రచారానికి శ్రీకారం
- మరోసారి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి
- జహీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు

8

మరింత అభివృద్ధి చేస్తా..

# మరోసారి అవకాశం ఇవ్వండి



అందోల్‌లో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, బీఆర్‌ఎస్ శ్రేణులు

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్
- అందోల్‌లో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం
- జోగిపేటలో విస్తృతస్థాయి సమావేశం
- హాజరైన ఎంపీ, జడ్పీ చైర్‌పర్సన్, కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి
- భారీ బైక్ ర్యాలీ
- హాజరైన గులాబీ దండు

2

మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, పేదలకు సేవలో తరిస్తానని అందోల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం అందోల్‌లో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీ బీబీ పాటిల్, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి, మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌చార్జి ఫారూఖ్‌హుస్సేన్‌తో కలిసి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2018లో సీఎం కేసీఆర్ మొదటిసారి అవకాశం ఇవ్వడంతో స్థానిక బిడ్డగా ఇక్కడి ప్రజలు, పార్టీ నాయకులు తనను సొంత మనిషిలా ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించారని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీజేపీలకు అందోల్‌లో కాలం చెల్లిందని, వారి మాటలు నమ్మేస్థితిలో ప్రజలు లేరన్నారు. వారికి ఈ ఎన్నికల్లో డిపాజిట్లు రావన్నారు. ముచ్చటగా మూడోసారి రాష్ట్రంలో గెలిచేది బీఆర్‌ఎస్ అని, సీఎం అయ్యేది కేసీఆర్ మాత్రమేనని ధీమా వ్యక్తం చేశారు.

- అందోల్, అక్టోబర్16

## పటాన్‌చెరులో నవరత్న మ్యానిఫెస్టో

తొమ్మిది అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లోకి..

- 'ఇంటి ముందు అభివృద్ధి - కంటి ముందు అభ్యర్థి' నినాదం
- చేసిన అభివృద్ధి, అమలుచేస్తున్న సంక్షేమాన్ని చెప్పి ఓట్లు అభ్యర్థిస్తాం
- సీఎం కేసీఆర్ ఆశీస్సులతో బీఫామ్
- భారీ మెజార్టీతో ప్రజలు దీవిస్తారనే నమ్మకం ఉంది
- సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులతోనే నియోజకవర్గం అభివృద్ధి
- ప్రతిపక్షాల మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు
- కారు గుర్తుకు ఓటేద్దాం..అభివృద్ధికి పట్టం కడదాం
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

8

పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోకు తోడుగా నవరత్న మ్యానిఫెస్టోను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రకటించారు. సోమవారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎమ్మార్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ నవరత్నాలను ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ ఇతర నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేద్దాం..అభివృద్ధికి పట్టం కడదామని ప్రజలకు పిలుపునిచ్చారు. చేసిన అభివృద్ధిని చూపి ప్రజలకు ఓట్లు అడుగుతామన్నారు. కంటి ముందు అభివృద్ధి- ఇంటి ముందు అభ్యర్థి పేరున ప్రచారం నిర్వహిస్తామన్నారు.

- పటాన్‌చెరు, అక్టోబర్ 16



పటాన్‌చెరులో నవరత్న మ్యానిఫెస్టోను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, సత్యనారాయణ, భూపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు